TIMES OF VARTHA (17-04-24)f_times of varha main (13-2).qxd 4/17/2024 5:44 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 17 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 279 | పేజీలు 09 | వెల : 6/-


**శుభాకాంక్షలు**



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోజిలాషులకు 'టైమ్స్ ఆఫ్ వార్త' శ్రీరామ నవమి శుభాకాంక్షలు






## టైమ్స్ ఆఫ్ వార్త వరుస కథనాలకు స్పందన

**అసౌకర్యాలకు నిలయంగా మారిన భువనగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్**

**ఆయన బాటలో మరో కొంతమంది సిబ్బంది సస్పెన్షన్‌కు గురయ్యే అవకాశం**

**గత ఐదు రోజులుగా కొనసాగుతున్న విచారణలు**

8లో..

# బీజేపీకి ఓటేస్తే ముఠికి కాళ్ళలేసినట్టే

**అంబేద్కర్ విగ్రహానికి దండేసి దండం పెట్టరా**

**బోనస్ బోగస్సైంది.. రుణమాఫీ దోకా చేసింద్రు**

**హామీల్ని ఎగబెట్టిన కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి..?**

**బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల తరపున కొట్లాడుతం**

**సుల్తాన్‌పూర్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అంబేద్కర్ విగ్రహానికి దండేసి దండం పెట్టలే. దేశం నలుమూలల నుంచి అంబేద్కరిస్టులొస్తే చూడనీయకుండా తాళ మేసింద్రు. ఇది అహంకారమా..? అజ్ఞానమా..? కండ కావరమా..? నేను పెట్టినానని అంబేద్కర్‌ను అవమాన పరుస్తరా..? మరి సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టినం. ఎందుకు సిగ్గులేకుండా అక్కడ కూర్చుంటున్నరు. బోనస్ ఇస్తమని చెప్పి బోగస్ చేసింద్రు. కాంగ్రెస్ ఐదేండ్లు అధికారంలో ఉండాలి.. అప్పుడే మంచికి, చెడుకి మధ్య తేడా తెలుస్తుంది.. అయితే సీఎం పదవి కోసం ఎవరు ఎక్కడ జంప్ అవుతారో తెలియదు.. గిట్లాంటి లిల్లీపుట్‌గాళ్ల ప్రభుత్వం ఏడాదైనా ఉండనట్లుంది" అంటూ కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని సుల్తాన్‌పూర్‌లో నిర్వహించిన మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ ప్రజా ఆశీర్వాద సభకు కేసీఆర్ హాజరై మాట్లాడారు. అంబేద్కర్‌కు అవమానం జరుగుతుంటే మనం నోరు మూసుకుని ఉంటామా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్ని అమలు చేయకుండా



మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లెందుకు.. ఓట్లేందుకని కాంగ్రెసోళ్లు అంటున్నారని, తెలంగాణ హక్కుల్ని కాపాడేందుకు బీఆర్ఎస్ బిడ్డలు పార్లమెంట్‌లో ఉంటేనే కొట్లాడగలరని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక వరి కోతలు బందై కరెంట్ కోతలు షురూ అయ్యాయన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ.2500 సాయం, ఆడబిడ్డ పెండ్లికి తులం బంగారం, రైతు బంధు, పింఛన్ల పెంపు వంటి హామీల్ని అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. వడ్లు, మక్కలకు మిగతా 8లో..

# గల్ఫ్ కార్మికుల కోసం వెల్ఫేర్‌బోర్డు

- రైతు బీమా తరహాలో ప్రమాద బీమా
- ప్రజా భవన్‌లో సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక సెల్
- సెప్టెంబర్17లోగా సమస్యల పరిష్కారానికి కృషి
- నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు పట్టంకట్టండి
- గల్ఫ్ కార్మిక సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 'తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు'ను ఏర్పాటు చేయనున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ వి భాగానికి సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమిస్తామని ఆ యన తెలిపారు. జూన్, జూలైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామన్నారు. గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజాభవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ హామీనిచ్చారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రేవంత్ తెలిపారు. మంగళవారం తాజ్‌డెక్కన్ లో గ ల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సిఎం రేవంత్ రెడ్డి సమావే శం అయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతుబీమా తరహాలో, గల్ఫ్ కార్మికులు చనిపోతే రూ.5 లక్షలు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆ ధారపడి ఉన్నారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గల్ఫ్ కా ర్మికులకు ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17వ తేదీ లోగా తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించామన్నారు. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా ప్రభుత్వం చూసుకోవాలని, కొన్ని దేశాలు, రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానంపై అధ్యయనం చేస్తున్నట్లు సిఎం రేవంత్ పేర్కొన్నారు. ఓవర్సీస్ కార్మికుల కోసం ఫిలిప్పీన్, కేరళలో మంచి విధానం ఉందని, అన్నీ అధ్యయనం చేసి తెలంగాణ ప్రభుత్వం కూడా సమగ్ర విధానం రూపొంస్తామని ఆయన హామీ ఇచ్చారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టబద్ధమైన ఏజెంట్ల ద్వారా మాత్రమే కార్మికులకు వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. గల్ఫ్ కార్మికులకు వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ హామినిచ్చారు.

## గల్ఫ్ కార్మికుల కోసం పాలసీని రూపొందిస్తున్నాం

ఉత్తర తెలంగాణ నుంచి ఎక్కువమంది గల్ఫ్ కార్మికులు ఉన్నారని, ఏజెంట్ల బారిన పడి కొందరు, యాజమాన్యం చేతిలో మరికొందరు కార్మికులు ఇబ్బంది పడుతున్నారని సిఎం రేవంత్ అన్నారు. గల్ఫ్‌తో పాటు ఇతర దేశాలకు వెళ్లే కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు అధ్యయనం చేస్తున్నామన్నారు. ఇప్పటికే గల్ఫ్ కార్మికుల కోసం ఒక పాలసీ డాక్యుమెంట్‌ను తయారు చేశామని ఎన్నికల కోడ్ ముగిశాక ప్రభుత్వం తరపున గల్ఫ్ కార్మికులు ఆహ్వానించి పాలసీ డాక్యుమెంట్‌పై అభిప్రాయాలను, సూచనలను తీసుకుంటామన్నారు. మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-04-2024


## మామిడిపల్లి గ్రామంలోఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామములో, బిజేపీ శాఖఆధ్వర్యములో, బీజేపీ నాయకులు రాబోయే పార్లమెంట్ న్నికలసందర్భనుగా, మంగళవారం ఎన్నికల ప్రచారం, ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలిల దగ్గరకు వెల్లి బీజేపీకి ఓటువేయాలని కోరారు .అలాగే కేంద్రప్రభుత్వ అందిస్తున్న పథకాలను వివరించారు. మరొకసారి మోదీ ప్రభుతాన్ని పలపరుస్తూ, కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమములో జిల్లా నాయకులు గంగోని సంతోష్, గ్రామశాఖ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీలో విద్యార్థి మరణం పై ముఖ్యమంత్రి పర్యటించాలి

### అఖిలభారత ప్రగతిశీల విద్యార్థి సంఘం బాధ్యుడు అనిల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాసరలోని త్రిబుల్ ఐటీ లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రాంతంలో పర్యటించాలని విద్యార్థి సంఘం బాధ్యుడు అనిల్ అన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని బాసర త్రిబుల్ ఐటీలో అరవింద్ అనే విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని,దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నేరుగా పర్యటించాలని అన్నారు. గతంలో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పుడు నేరుగా పర్యటించిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. ఈ మరణాలపై స్పందించి అక్కడి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగం పైన ఏ విధమైన తీరు ఉందో అదేవిధంగా విద్యారంగం గురించి కనీసం ఒక్క మాట కూడా మాట్లాడకుండా అసెంబ్లీ సమావేశాలలో ఇతర అంశాల పైన స్పందించి విద్యా రంగంపై మౌనంగా ఉన్నారన్నారు.నూతన ప్రభుత్వ హయాంలో కూడా అదే తీరు కనిపిస్తుంది అనేక సమస్యలు ఉన్న ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాసర త్రిబుల్ ఐటీ లో ఉన్న సమస్యల్ని ప్రక్షాళన చేయాలని లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలుగా బాసర త్రిబుల్ ఐటీని ముట్టడించాల్సి ఉంటుందని అన్నారు.

## జాతీయస్థాయి ఊషు లో మెడల్ సాధించిన విజేతలకు ఎమ్మెల్యే ప్రశంసలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి ఊషూ ఛాంపియన్షిప్లో మెడల్స్ సాధించిన విజేతలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రశంసించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్లోని జమ్మూ యూనివర్సిటీలో జరిగిన 23వ సబ్ జూనియర్ నేషనల్ బాలబాలికల ఊషు ఛాంపియన్షిప్ లో బాలుర విభాగంలో జిల్లాకు చెందిన మహమ్మద్ అజయ్న్, బాలికల విభాగంలో ఎం ఆకాంక్ష యాదవ్ ప్రాతినిధ్యం వహించారు. వీరు ఇరువురు చైన్ క్వాన్, జైన్ షూ, కాయిన్ షూ ఈవెంట్లలో నిత్యం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోచ్ అబ్దుల్ ఊమర్ వద్ద తౌలు లో శిక్షణ పొందుతూ అంచెలంచెలుగా రాణిస్తున్నారు. ఇందులో భాగంగా తమ వ్యక్తిగత కెటగిరిలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించిన ఇరువురు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర అమెచూర్ ఊషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఉమర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పతక గ్రహీతలను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## నేడు వసంత నవరాత్రోత్సవములు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రీ అఖిల భారతీయ భగవద్గీతా ప్రచార మండలి బోధన్ శాఖ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని గంజ్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరం, శ్రీ రాధాకృష్ణ మందిర ప్రాంగణంలో వసంత నవరాత్రోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. బుధవారం ఆలయంలో నిర్వహించే శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు కల్యాణోత్సవము, అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్ రావు కులకర్ణి తెలిపారు.

## ఎరాజ్ పల్లి గ్రామంలో గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన,మహా చండీయాగం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బోయి కులస్తుల ఆధ్వర్యంలో మంగళవారం గంగమ్మ తల్లి ఆలయ వద్ద మహా చండీయాగం వైభవోపేతంగా నిర్వహించారు.వేద పండితులతో మంత్రోచ్ఛారణ చేస్తూ భక్తిశ్రద్ధలతో చండీయాగం ఘనంగా నిర్వహించారు. బోయికులస్తులు,గ్రామస్తులు,భక్తులు ఆలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని చండీయాగంలో పాల్గొన్నారు. ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.నేడు బుధవారం విగ్రహమూర్తుల ప్రాణప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని బోయికుల సంఘం అధ్యక్షులు సుట్టాకుల సత్యనారాయణ



తెలిపారు.బోయికులస్తులు,గ్రామ ప్రజలు,భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బోయి కుల సంఘం ఉపాధ్యక్షులు కర్రోల చిన్న లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మణ్,సభ్యులు మదారీ,శంకర్, గాలయ్య,సతీష్,సాయి కుమార్,కుల పెద్దలు గంగారం, పోశెట్టి,ఎర్ర పోశెట్టి,విశ్వనాథ్,ఊల్లే సాయిలు, ప్రవీణ్, మహిపాల్,దూపల్లి శేఖర్,పెద్ద లక్ష్మణ్,చిన్న పోశెట్టి, పర్వయ్య,చిన్న నాగన్న,బోయి కులస్తులు,మహిళలు, గ్రామపెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది అసమర్థత పాలన

### గల్ఫ్ కార్మికుల సమస్యలపై కేంద్రంలో పోరాటం చేస్తా
### గల్ఫ్ బోర్డు ఏర్పడడానికి కృషి చేస్తా
### ఆశీర్వదించి గెలిపించండి పసుబోడు తీసుకొస్తా
### కమలం పువ్వు చెవిలో.. కాంగ్రెస్ చెయ్యి నెత్తిన..
### ప్రజలను నిండా ముంచుతున్న పార్టీలు
### బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనలో కొనసాగుతుందని నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే, భారత సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు.కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఫంక్షన్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో, జగిత్యాల నియోజకవర్గ బీర్పూర్ మండల ముఖ్య ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల జిల్లా బీఆర్ఏస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల్ నియోజకవర్గం ఇంచార్జ్ లోక బాపురెడ్డి, జగిత్యాల్ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అసమర్థత పాలన కొనసాగుతుందని, అబద్ధ ప్రచారాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అన్ని 420 మాటలే అన్నారు. ఇచ్చిన హామీలలో రూ. 4000ల పింఛన్ ఎక్కడ, రైతులకు ఇస్తాన్న బోనస్ రూ.500 ఎక్కడ, రైతులకు రైతుబంధు ఎక్కడ, రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ, అన్ని అబద్ధపు హామీలతో తుపాకి రాముడు లాగా మాట్లాడే విధంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడి మాటలు నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలన్నారు. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఏమైందని, ఎంపీ పదవి ఐదు సంవత్సరాలు ముగిసినా ఇంతవరకు ఊసే లేదన్నారు. ఏం ముఖం పెట్టుకొని మళ్లీ ప్రజలను ఓట్లు అడుగుతున్నావు అరవింద్ అని ప్రశ్నించారు. మోడీకి ఓటేయండి అని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నావని, కమలం పువ్వు చెవిలో... కాంగ్రెస్ చెయ్యి నెత్తిన.. పెట్టి ప్రజలను నిండా ముంచుతున్న రెండు పార్టీలను ప్రజలు నమ్మవద్దన్నారు. జగిత్యాల్ కోరుట్ల ప్రజలారా ఆశీర్వదించండి... సేవకుడిగా పని చేస్తా, స్థానిక ప్రాంత ప్రజలు బీడీ కార్మికులు, గల్ఫ్ కార్మికులు ఎక్కువ ఉన్న ప్రదేశం అని, గల్ఫ్ కార్మికుల సమస్యలపై కేంద్రంలో పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పడడానికి పోరాటం చేస్తానని భరోసా కల్పించారు. ఆశీర్వదించండి పసుబోర్డు తీసుకువస్తానని, రానున్న ఎంపీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీకి మీ మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

కామారెడ్డి నియోజకవర్గ భిక్నూర్ మండల కేంద్రంలోని గార్డెన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ గారు పాల్గొన్నారు. మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 800 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్ శెట్కార్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని షబ్బీర్ అలీ చేరిన వారిని ఉదేశించి చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రము అప్పుల పాలయింది అన్ని షబ్బీర్ అలీ సభను ఉదేశించి చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని. రాహుల్ గాంధీ గారు ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రము సస్యాశ్యామలం అవుతుందని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కెసిఆర్ రాష్ట్రానికి ద్రోహం చేసారని కెసిఆర్ ని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టాలని షబ్బీర్



అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 30000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ఇదే అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, జిల్లా విభాగం కార్యదర్శి లింగారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి లింగాల కృష్ణ గౌడ్, పట్టణ సొసైటీ అధ్యక్షులు భూమయ్య, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, తిరుమల స్వామి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రేఖ సుదర్శన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఆలూర్ మండల డికంపల్లి గ్రామంలో, బుధవారం పశువులకు పశువర్ధక ఆధ్వర్యములో, మాక్లూర్ మండల పశువైద్య డాక్టర్లు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ, పశువులకు గాలికుంటూ వ్యాధి సోకితే, పాలఉత్పత్తి తగ్గి, రైతు నష్టపోతాడని, పశువులు అనారోగ్యపాలవుతాయని, కనుక పశువులకలిగిన రైతులు, తప్పక ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత టీకాలు వేయించాలని అన్నారు. అలాగే ఈ రోజు 568 పశువులకు ఈ టీకాలు వేషామని తెలిపారు. కార్యక్రమములో పశు వైద్యం డాక్టర్లు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, డాక్టర్ ఉమామ సాహెర్ వాస్,వినిత విఎల్ఓ, అహ్మద్ పాషావిఎ ,సుదీర్ గోపాల మిత్ర, జైల్ సింగ్, శ్రీను, గంగాధర్, పుష్ప, లక్ష్మి, మరియు రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పెద్దమ్మ ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలో బుధవారం నుంచి ఐదు రోజులపాటు పెద్దమ్మ ఉత్సవాలు నిర్వహించనునట్లు పట్టణ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని సుందరంగా అలంకరించినట్లు పేర్కొన్నారు. ఈనె 19 న ఆలయం వద్ద అమ్మవారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు.

## బాసర త్రిబుల్ ఐటీలో ఆర్వింద్ ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

### పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాసర త్రిబుల్ ఐటీలో పి యు సి సెకండ్ ఇయర్ చదువుతున్న ఆర్వింద్ ఆత్మహత్యపై సిబిఐ విచారణ జరిపించాలని పి.డి.ఎస్. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ యూనివర్సిటీలో లేని ఆత్మహత్యలు ఒక్క త్రిబుల్ ఐటీ లోనే ఎందుకు జరుగుతున్నాయని, ప్రతి విద్యా సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రతి ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలను జోడించి చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థులతో మాట్లాడనివ్వకుండా క్యాంపస్ లో విద్యార్థి సంఘాలను అనుమతించడం లేదని, విద్యార్థుల ఆత్మహత్యల కారణాలు తెలుసుకోవడానికి గత సంవత్సరం రేవంత్ రెడ్డి గోడ దూకి లోపలికి పోయారని, వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలపై సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు...

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు

### ప్రారంభించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగుల సౌకర్యార్థం త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్ అందుబాటులోకి తెచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాదులో త్రాగునీటి ప్లాంట్ ను ఏర్పాటు చేసి దీని వల్ల మంచి నీటి సౌకర్యం ప్రతి అంతస్తులో ఉన్న రోగులందరికీ అందే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ వేసవి కాలంలో రోగులకు, వారి సహాయకులకు త్రాగునీటికి ఇబ్బంది ఉండకూడదని ఈ త్రాగు నీటి ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. రోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరావు, డాక్టర్ బాల్‌రాజ్, డాక్టర్ నరేంద్రకుమార్, డాక్టర్ కిరణ్, డాక్టర్ కమ్రాన్, డాక్టర్ హరీష్, డాక్టర్ సుజాత, డాక్టర్ స్వాతి, ఆఫీసు సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-04-2024


# రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్ర సింగ్ చౌహాన్ వెల్లడి**

**రైస్ మిల్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన**

**మౌలిక సదుపాయాల పరిశీలన**

**రైతులకు ఫోన్లు చేసి బిల్లుల చెల్లింపులు జరిగాయా? అని నిర్ధారణ**

**కేంద్రాల నిర్వహణ బాగుందని కితాబు**

**సెంటర్ నిర్వాహకులకు ప్రశంశాపత్రాలు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

యాసంగి సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలలో ప్రభుత్వపరంగా నెలకొల్పిన కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో ఇప్పటికే 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడం జరిగిందని, ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తదితరులతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం అయ్యారు. అనంతరం గుండారం గ్రామంలోని జై గణేష్ ప్యాడి ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ (రైస్ మిల్)ను సందర్శించి, ధాన్యం మర పడుతున్న తీరును, స్టాక్ నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందల్వాయి మండలంలోని గన్నారం, చంద్రయాన్ పల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, మాయిశ్చర్ యంత్రం ద్వారా తానే స్వయంగా తేమ శాతాన్ని కొలిచారు. 17 శాతానికి లోబడి తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, ఈ మేరకు ఎఫ్.ఏ.క్యూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తెచ్చేలా వారికి అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులకు సూచించారు. కేంద్రాలలో రికార్డులను పరిశీలించి, ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు అనే వివరాలను ఆరా తీశారు. ఈ కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులు పల్లా సందీప్, మల్లయ్య, చెవుల పెద్ద సాయిలును సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి, బిల్లుల చెల్లింపులు జరిగాయా? కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఎదురయ్యాయా? సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు తమ బ్యాంకు ఖాతాలలో జమ అయ్యాయని, కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదని, సకాలంలో ధాన్యం తూకం జరిగిందని రైతులు తెలుపగా, ప్రిన్సిపల్ కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అభినందిస్తూ, వారికి ప్రశంసాపత్రాలు అందజేయాలని తన కార్యాలయాల



అధికారులను ఆదేశించారు. ఇదే తరహాలో కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని, రైతులకు అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచుతూ బిల్లుల చెల్లింపుల్లో జాప్యానికి తావులేకుండా వెంటదివెంట ట్యాబ్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.

## 24న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు



**23లోగా అథ్లేట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఉదయం 8 గంటలకు నాగారంలోని రాజారామ్ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరాల రత్నాకర్, యు. రాజా గౌడ్ తెలిపారు. 28వ తేదీ సూర్యాపేట జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల కోసం జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అండర్ 14, 16, 18, 20 వయో పరిమితుల గ్రూపులలో బాల బాలికలు, మహిళలు, పురుషుల విభాగంలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేవారు జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో పాల్గొనదలచిన వారు ఈనెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం 9989040776 నంబర్ కు ఫోన్ చేసి రాజా గౌడ్ ను సంప్రదించాలన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లిన బారాసాశ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గం లో మాజీ ముఖ్యమంత్రి బారాస పార్టీ అధ్యక్షులు కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించే బహిరంగ సభకు మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి నాయకులు కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వెంటే ఉంటామని ,బారాస పార్టీ అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేసి, రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చే విధంగా నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బారాస శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## అక్రమార్కులకు సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ఆటో నగర్ కాలనీలో తమకు కేటాయించిన ప్లాట్ లను అక్రమంగా అసిస్మెంట్ చేసుకుంటున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని భాధితులు కోరుతున్నారు. గరీబ్ కాలనీలోని తన ప్లాటు కు సంబంధించి మున్సిపల్ లో ఇంటి పన్ను కడుతున్న తన ప్లాట్ ను కొందరు అక్రమార్కులు తన పేరుపైన రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ ను తిరిగి ఇతరులు అసిస్మెంట్ చేసుకున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తట్టికొట్ కాలనీకి చెందిన భాధితుడు ఆడెపు రాజు బోధన్ మున్సిపల్ కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, వినోద్ లతో కలిసి బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణకు వినతిపత్రం అందజేశారు. గరీబ్ కాలనీలో కొందరు ఒక ముఠాగా ఏర్పడి ఒకరి పేరుపై గల ప్లాట్ ను మరొకరిపై అసిస్మెంట్లు చేస్తూ అక్రమాలకు పాల్పడుతూ అసలైన లబ్దిదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.గతంలో కూడా ఇలాంటి అక్రమాలు చాలా జరిగాయని తెలిపారు. మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించి అక్రమార్కులపై, అక్రమార్కులకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ధాన్యం సేకరణ కోసం 480 కేంద్రాలు ఏర్పాటు చేశాం

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 480 కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ. ఎస్. చౌహాన్ దృష్టికి తెచ్చారు. నిజానికి 466 కేంద్రాలను ఏర్పాటు చేసి, 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, రైతుల అవసరాలను గుర్తిస్తూ మొత్తం 480 కేంద్రాలను అందుబాటులో ఉంచామన్నారు. వీటిలో ఇప్పటికే 373 కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, లక్షా 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రూ. 98 కోట్ల బిల్లులను రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేదని, 90 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయని, కొత్త గన్నీ బ్యాగులు కూడా జిల్లాకు సరఫరా అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, డీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లాకు చేరుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ చౌహాన్ కు ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద జిల్లా అధికారులు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

## నారాయణపురం మండల పరిధిలో బిజెపి జన జాగరణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు జన జాగరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల పరిధిలో ఉన్న దాదాపు అన్ని గ్రామాలలో గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు నరేంద్ర మోడీ గారు ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయా గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి డోర్ స్టిక్కర్,కరపత్రం అందించి నరేంద్ర మోడీ గారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయిన డా.బూర నర్సయ్య గౌడ్,ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ఆ గ్రామాలలో మోడీ అందించిన పథకాల లబ్ధిదారులను కలిసి వారి సెల్ఫోన్ ద్వారా 9638002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా తన స్వగ్రామమైన అల్లందేవిచెర్వు గ్రామంలో పాల్గొన్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,ఉపాధి హామీ కూలీలను కలిసి,వారియొక్క ఉపాధిహామి డబ్బులను నరేంద్ర మోడీగారి కేంద్ర ప్రభుత్వం నేరుగా కూలీల కాతాలలోనే జమ చేస్తున్నదని,అంతేకాకుండా ఇటీవల ఉపాధి హామీ కూలీల



వేతనాన్ని 300 రూపాయలకు పెంచాడని,దానితో పాటుగా మోడీ ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం గురించి,కరోనా కష్టకాలంలో ఇచ్చిన ఉచిత వాక్సిన్ల గురించి, గ్రామపంచాయతీలకు కేంద్రం ఇస్తున్న నిధుల గురించి వివరిస్తూ ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనిలో రాజు గౌడ్ పాలుపంచుకొని,నరేంద్ర మోడీగారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్,ని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్,మండల నాయకులు గుండు రాజుగౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,ముక్కర్ల లింగస్వామి యాదవ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సుర్వి వినయ్ గౌడ్,మండల సోషల్ మీడియా కన్వీనర్ గుండు నవీన్ గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్,దాసరి జంగయ్య యాదవ్,గుండు జంగయ్య గౌడ్,సుర్వి శేఖర్ గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,సుర్వి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకవర్ధిని కళాశాల వీడ్కోలు కార్యక్రమం

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్ లో మంగళవారం మంచిర్యాల పట్టణానికి చెందిన వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని, ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను అలరించారు. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేం వెంకీ మంకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకీ మంకీ మాట్లాడుతూ,విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో రాణించే విధంగా కృషి, పట్టుదలతో ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల బృందం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను,మెమెంటో అందజేశారు.అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక, క్రీడా రంగాల సైతం రాణించే విధంగా వారికి కళాశాల యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, రాజేష్ , శారీన, శ్రీలేఖ, సమీర్ , చైతన్య , విశ్వజ, రాజేష్, వంశీ, చిరంజీవి , పవిత్ర , తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**ఐదుగురు పేకాటరాయుల అరెస్ట్,ఒకరు పరార్**

**18,490 రూపాయల నగదు, 5 మొబైల్ ఫోన్లు,**

**4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధీలోని చేత్లాపూర్ గ్రామ సమీప ప్రాంతంలోని పేకాట స్థావరంపై రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి,డబ్బులు పెట్టి, పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, ఒకరు పరారయ్యారని, వారి వద్ద నుండి ఐదు సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు 18,490రూపాయల నగదును స్వాధీనం చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ, ఎస్ఐ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చేత్లాపూర్ గ్రామ సమీపంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి,పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, తదుపరి విచారణ నిమిత్తం పట్టుబడ వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న సామాగ్రిని, పేకముక్కలను పట్టణ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందన్నారు.పట్టుబడిన వారిలో పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగులు కనుకుంట్ల నర్సయ్య,సముద్రాల రమేష్, ప్రైవేట్ ఉద్యోగి గంగారపు రామకృష్ణ, బార్బర్ షాప్ నిర్వాహకుడు గుంజపడుగు సంపత్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి మామిడాల శంకర్ లు,అదేవిధంగా పరారైన వారిలో మంచిర్యాల కు చెందిన చెందిన లోకిని ప్రశాంత్ లు కలరు. వీరి వద్ద నుండి టిఎస్ 02ఎఫ్ఎఫ్ 4075 నెంబర్ గల హీరో ఫ్యాషన్ ప్రో,ఏపి 1కే 4000 నెంబర్ గల హీరో హెూండా ప్యాషన్ ప్లస్, టిఎస్ 19డి 6172 నెంబర్ గల హీరో హెచ్ఎఫ్ డీలక్స్, హీరో గ్లామర్ తదితర నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-04-2024


# మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

### రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారుల సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రెటరీ డి. ఎస్. చౌహాన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దేవేంద్ర సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు, రైస్ మిల్లర్లు ఇబ్బంది పడకూడదనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. జిల్లా పర్యటనకు హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ డీ. ఎస్. చౌహాన్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ, బిల్లుల చెల్లింపులు, సీఎంఆర్ కేటాయింపులు తదితర వాటిపై ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఇదివరకటితో పోలిస్తే రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మిల్లింగ్ తదితర అంశాలలో ప్రస్తుతం పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చిందని, స్పష్టమైన ప్రగతి కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ఆశించిన రీతిలో సహాయ, సహకారాలు లభిస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. 2018 – 2019 సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జెస్ విషయమై భారత ఆహార సంస్థతో సమావేశం నిర్వహించి, సంబంధిత కేంద్ర ప్రభుత్వ అధికారులను ఒప్పించి రూ. 900 కోట్ల నిధులను మంజూరు చేయించామని గుర్తు చేశారు. దీనివల్ల మిల్లర్లకు ఎంతో లాభం జరిగిందని అన్నారు. ఇదే విధంగా గత చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న హ్యాండ్లింగ్ చార్జెస్ బకాయిలను సైతం ఇప్పించేందుకు గట్టిగా కృషి చేస్తున్నామని, మరో నెల, రెండు నెలల వ్యవధిలో ఈ సమస్య కూడా పరిష్కారం అవుతుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఇతర సమస్యలను సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. అయితే, సీ.ఎం.ఆర్ కేటాయింపులు లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో జరిగేలా ధాన్యం మిల్లింగ్ చేయాలని మిల్లర్లకు సూచించారు. ముఖ్యంగా పారాబాయిల్డ్ బియ్యం నిల్వల అవసరం ఎక్కువగా ఉన్నందున ఏమాత్రం విరామం లేకుండా మిల్లింగ్ జరిపించాలని అన్నారు. తెలంగాణతో పాటు కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సైతం మన రాష్ట్రం నుండే బియ్యం ఎగుమతి జరుగుతున్నందున నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. మిల్లింగ్ విషయంలో నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్లకు మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకోవాలని సూచించారు. రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి రాష్ట్రంలో ఈసారి యాసంగి సీజన్ లో ఇప్పటికే రికార్డు స్థాయిలో 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దేవేంద్రసింగ్ చౌహాన్ వెల్లడించారు. గతేడాది ఈ సమయానికి కేవలం 233 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ జరిగిందని, ఈసారి ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రైతుల నుంచి ధాన్యం సేకరించామని తెలిపారు. అవసరమైతే ఇంకనూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, ఇతర మౌలిక సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం నిల్వలు రాకుండా తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సమస్యలే



### రైతుల ధాన్యం పోయడానికి పట్టాలు లేవు

### ధాన్యం శుభ్రం చేయడానికి ప్యాడి క్లీనర్లు లేవు

### పనిచేయని ప్యాడి క్లీనర్లు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పలు మండలాల రైతులు గగ్గోలు మాకు ధాన్యం ఆరబోయడానికి పట్టాలు లేకపోవడం ప్రైవేటు వాళ్ల వద్ద మేము కొనుక్కున్న పట్టాలలో కిరాయిలతో మా జేబులు చిల్లు అవుతున్నాయని మొరపెట్టుకుంటున్న రైతులు మరోపక్క రైతులు ఆరబోసిన ధాన్యాన్ని చెత్తాచెదారం లేకుండా ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యం రాశులను పట్టి శుభ్రం చేయడానికి మా వద్లకు కూలి వాళ్లతో పెట్టి రోజుకు ఆడవారికి 300 రూపాయలు మగవారికి ఎనిమిది వందల రూపాయలు పెట్టి మా ధాన్యం రాశులను శుభ్రం చేస్తున్నామన్నారు. మేము ఇన్ని వసతులు సరిగా లేకున్నా భరిస్తూ ఐకెపి కేంద్రాలకు ధాన్యం ఇవ్వడంతో చాలా ఇబ్బందులు అవుతూ పెట్టుబడులు పెట్టవలసి వస్తున్నాయన్నారు ఆ తర్వాత మ్యాచరు వచ్చిన ధాన్యాన్ని కాంటా వేయుటకు కాంటా ఖర్చులు కూడా మేమే ఇవ్వవలసి వస్తున్నాయి దీనితో మామీద అధిక భారం పడుతుందని రైతుల గగ్గోలు, మరోపక్క మండలాలలోని అధికారులు చూసీచూడనట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అంతా మీరే చూసుకోవాలని సీసీలను పెట్టి బస్తాల లెక్కలను రైతుల పేర్లను లారీకి ఎన్ని బస్తాలు వేస్తున్నారు అని ట్యాబులలో ఎక్కించి ఆన్లైన్ చేసినప్పుడే బిల్లు వస్తుందని ఐకెపి కేంద్రాల వద్ద ఉన్న మహిళలు మాకు ఈసారి చాలా ఇబ్బందులు అవుతున్నాయని గత సంవత్సరంలో మేము నడిపిన కమిషన్ కూడా ఇంతవరకు ఇవ్వలేదని ఇప్పుడు కూడా మేము అప్పులు చేసి ఈ సంఘాల వారే ఐకెపి కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించే విధంగా పెట్టుబడులు పెట్టి రైతులకు సేవ చేసినప్పటికీ మాకు గిట్టుబాటు కావడం లేదని మొరపెట్టుకుంటున్నారు తక్షణమే జిల్లా అధికారులు గ్రహించి గతంలో వారికి ఒక సంవత్సరం రెండు కార్లు కమిషన్ రాక ఇబ్బందుల పాలవుతున్నామన్నారు, ఇక సకాలంలో ఖాళీ బస్తాలు కూడా రాకపోవడంతో మేమే ట్రాక్టర్ కిరాయిలు పెట్టుకొని బస్తాలు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు, ఒకపక్క భారీగా ఎండలు మరోపక్క ఐకెపి కేంద్రాల వద్ద ధాన్యం రాశులు మేము ఏమి చేయాలి మా ధాన్యం కుప్పలు ఎప్పుడు కాంటా పెడతారు అనే రైతులు గోస పడుతున్నారు,వేసవి బాగా పెరగడంతో ఏ క్షణంలో వర్షం వస్తుందోనని పట్టాలు కిరాయికి తెచ్చుకొని కిరాయిలు పెరిగిపోతున్నాయి అనే ఆవేదన చెందుతున్న రైతులు, కావున తక్షణమే మండల అధికారులు జిల్లా అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులను తొందరగా మిల్లుల వద్ద దిగుమతి చేయుటకు లారీలను పెట్టి దిగుమతి చేయించాలని పలు మండలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వడదెబ్బ లక్షణాలపై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె వడ దెబ్బ లక్షణాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ అన్నారు మంగళ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వడదెబ్బ గురించి సిరికొండ గ్రామ పంచాయితీ పరిదిలో ఉపాధి హామీ కార్మికులకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమంలో సూపర్ వైజర్ కమలమ్మ అవగాహన కల్పించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షికంగా అపస్మారక స్థితి లోకి వెళ్ళడం జరుగుతుంది తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం టోపి గొడుగు తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్ వద్ద ఓ అర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు.అనంతరం సబ్ సెంటర్ లో ఆశా రికార్డ్స్ పరిశీలించటం జరిగింది ఈ కార్యక్రమంలో సిస్టర్స్ విజయ లక్మి, జయసుధ.సుచరిత ఆశా లు స్వాతి, గురులక్మి, ఉమ,ముత్యాలు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా కాంటాలు వేయాలి



### అదనపు సంచాలకులు రాజ గోపాల్

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ ఇంఛార్జి వ్యవసాయ అదనపు సంచాలకులు మారుతి రాజ గోపాల్ అన్నారు రైతులకు త్రాగు నీటి సమస్య నీడ సమస్య లేకుండా చూడాలని కోరారు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని రైతులను అడిగి తెలుసుకున్నరు ఈ కార్యక్రమంలో ఏ ఇ ఓ వనం మౌనిక వి బి కే పిచ్చమ్మ అధ్యక్షురాలు సంధ్య రైతులు వెంకన్న వెంకట్ రెడ్డి రంగయ్య పాల్గొన్నారు

## స్వయంభూ శివలింగాన్ని దర్శించుకున్న సురేష్ ఆత్మారాం మహారాజ్...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామ శివారులో స్వయం భూ వెలిసిన శివలింగాన్ని, నందీశ్వరులను సోమవారం ఎడపల్లి శ్రీరామ మఠంవంశజులు సురేష్ ఆత్మారాం మహారాజ్ దర్శించుకున్నారు. శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శివునికి అత్యంత ప్రీతికరమైన రోజైన మహాశివరాత్రి నాడు గ్రామ శివారులో శివలింగం, నందీశ్వరుడు బయటపడడం గ్రామ ప్రజలు చేసుకొన్న అదృష్టంగా పేర్కొన్నారు. ఇలా వెలిసిన విగ్రహాలకు భవ్యమైన ఆలయ నిర్మాణం చేపట్టాలని అందుకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు సైతం కృషిచేయాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు ఏకతాటిపై ఉండి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. అంతేకాకుండా విగ్రహాలు బయల్పడిన నాటి నుంచి ప్రతీ సోమవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయని అందుకు సహకరిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈఆలయ నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఉప్పు సురేష్, గ్రామస్తులు, యువకులు, తదితరులు ఉన్నారు.

## లక్ష్మీ సీడ్స్ తోనే అధిక లాభాలు

### మేనేజర్ గంగా రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త బిక్కనూర్

రైతులు లక్ష్మీ సీడ్స్ తోనే అధిక లాభాలు పొందవచ్చునని కంపెనీ మేనేజర్ గంగారెడ్డి అన్నారు. కామారెడ్డి మండలం, జిల్లాలోని క్యాసంపల్లి గ్రామానికీ చెందిన రైతు ప్రభాకరరెడ్డి,లక్ష్మీ సీడ్స్ వారు నూతనంగా ఉత్పత్తి చేసి రైతులకు విడుదల చేసినటువంటి లక్ష్మీ–మెహర్ అనే హైబ్రిడ్ వరి విత్తనాన్ని తన 2 రెండు ఎకరాల పొలంలో యాసంగి(రబీ) పంటగా నాటుకోవటం జరిగింది. ఈ వరి విత్తనాల గురించి కంపనీ నేశనల్ మేనేజర్ క్రిషన్ చౌదరి మాట్లాడుతూ,ఈ లక్ష్మీ–మెహర్ విత్తనాలు నాటుకుంటే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అధిక రోగనిరోధక శక్తి వుండడంవలన రైతులకు పురుగుమందు పిచికారి ఖర్చు చాల తక్కువ,మొగిపురుగు,తెల్లకంకి,సుడి దోమ లాంటి తెగుళ్లను సమర్ధవంతంగా తట్టుకుంటుంది అనే విశిష్ట లక్షణాలను వివరించారు. ఈ క్షేత్రస్థాయి ప్రదర్శనలో కామారెడ్డి జిల్లా మార్కెట్ కి చెందిన శ్రీమాత ఆగ్రో ఏజెన్సీ యజమాని రాజు 5 మండలాల నుండీ 73 మందికి పైగా డీలర్లు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ బారాస నియోజకవర్గం సమన్వయకర్తల నియామకం....




టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటుకు సంబంధించి ఈ క్రింది నాయకులను నియోజకవర్గ సమన్వయకర్తలుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ నియమించారు. 1. జహీరాబాద్: దేవిశ్రీప్రసాద్ రావు, మాజీ చైర్మన్,2. ఆందోల్: పట్నం మాణిక్యం, డీసీసీబీ వైస్ చైర్మన్,3. నారాయణఖేడ్: మఠం భిక్షపతి, మాజీ చైర్మన్,4. కామారెడ్డి: జనార్ధన్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే,5. ఎల్లారెడ్డి: తిరుమల్ రెడ్డి, మాజీ చైర్మన్,6. బాన్సువాడ: ధఫేదర్ రాజు, జెడ్పి చైర్మన్,7. జుక్కల్: పోచారం భాస్కర్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ లను నియమించినట్లు వారు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 17-04-2024


# కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రైతుల సమస్యలు తీరుస్తాం..!



**పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే తెలంగాణ అభివృద్ధి చేసి చూపిస్తాం**

**దేశంలో బిజెపి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరికలు**

**బిజెపి పార్టీ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి**

**బిజెపిని గెలిపిస్తే రైతుల సమస్యలు తీరుస్తాం**

**బిజెపి పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ సీతారాం నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే తెలంగాణ అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం చిన్న గూడూరు మండల కేంద్రంలోని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ సీతారాం నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మండల కేంద్రంలోని పలు గ్రామాల నుండి పలువురు పార్టీలో చేరి పార్టీ తీర్థం పుచ్చుకున్నారని అన్నారు.కేంద్రంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ని గెలిపించి కేంద్రంలో మరోసారి మన మోదీ సర్కార్ రావాలని అన్నారు. బిజెపి పార్టీ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. పేదలలో ధైర్యాన్ని నింపడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. బిజెపి పార్టీని గెలిపిస్తే రైతుల సమస్యలు తీరుస్తామని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఇప్పటికే రైతులకు రైతు బీమా దేశంలో అన్ని రాష్ట్రాల్లో అందిస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సురక్షిత భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పేద ప్రజలకు సామాన్య బాధ్యత కల్పించడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ గెలుపుకై అందరూ సహకరించాలని అన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలకు తప్పక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి అదే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త చూసుకోవాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, నరసింహుల పేట జెడ్పిటిసి భూక్య సంగీత, డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ బల్లూరి వెంకట్ రెడ్డి, ఓ బి సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి మధు, యువ మోర్చా నియోజకవర్గ ఇన్చార్జ్ కొప్పుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఘనగాని వేణు, యువ మోర్చా అధ్యక్షులు బెడద మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుప్పల యాకమ్మ, ఎస్టి అధ్యక్షులు అశోక్, బూత్ అధ్యక్షులు భానోత్ వీరేష్, హరి, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్ లు కోరారు. మంగళవారం పట్టణంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి మనవడు గడ్డం వంశీ కృష్ణ కు పెద్దపల్లి ఎంపీ గా పోటీ చేయడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కాకా కుటుంబం పేద ప్రజల కోసం కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసే కుటుంబమని తెలిపారు.చెన్నూరు ఎమ్మెల్యేగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గెలిచినప్పటి నుండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నడని, అదేవిధంగా పెద్దపల్లి ఎంపీ గా గడ్డం వంశీకృష్ణ నీ ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందే రామచందర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నెరువట్ల శ్రీనివాస్, డిసిసి సభ్యుడు బత్తుల రమేష్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని,మండల నాయకులు కడారి జీవన్ కుమార్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు మాంత్ రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సట్ల రవీందర్, బూడిద శంకర్, గోగుల రాజయ్య, జమాల్పూర్ నర్సోజి ,కడల శ్రీనివాసరావు, రెడ్డి ఐలయ్య, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, రాధా, స్రవంతి, స్వరూప, యువజన కాంగ్రెస్ నాయకులు కనకం రాజు, వడ్లూరి సునీల్, బుర్ర ఆంజనేయులు, రెండ్ల నరసింహ, ఎండి సుకుర్, ఆకుదారి శ్రీనివాస్, మంకు రమేష్, ఆలం శంకరు, రేగు చెట్టి మధునయ్య,రాయమల్లు, పిండి ఐలయ్య, చేగుంట శంకరయ్య, ఆకుల అంజి, మరాఠి శంకర్, పెంచల రాజయ్య ,సంతోష్ ,అందుగుల లక్ష్మణ్, సాగర్ ,శ్రీనివాస్, శివ, జీవన్, సంతోష్, వేముల శ్రీనివాస్, ఐలయ్య, శ్రీనివాస్, ఉదయ్, రంజిత్, ప్రసాద్, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల కేంద్రంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శ్రీ రామచంద్ర మూర్తి కిసీతాదేవికి కళ్యాణం మహా క్షేత్ర కళ్యాణం బుధవారం పెద్ద మల్లారెడ్డి గ్రామ హరిహర మార్కండేయ రామాలయం దేవాలయంలో జరుగు కళ్యాణోత్సవమును తిలకించి అమ్మవారిని అనుగ్రహములను పొంది తీర్థ ప్రసాదాలు, భోజనాలు స్వీకరించగలరని పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు స్వీకరించగలరని శ్రీరామ చంద్రమూర్తి కి సీతాదేవి కి కల్యాణోత్సవానికి అన్నదాత కార్యక్రమానికి దాతలు, శ్రీ వెంకటరమణ రైస్ మిల్ కాచాపూర్,శ్రీ రాఘవేంద్ర రైస్ మిల్ పెద్ద మల్లారెడ్డి, ఆహ్వానించువారు ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ పెద్ద మల్లారెడ్డి సంఘ సభ్యులు తెలిపారు.

## 25న బాన్సువాడలో బెతాల స్వామి జాతర..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని బేతాళ స్వామి జాతర ఈనెల 25న ఎడ్ల బండ జాతర ,26న కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు మంగళవారం బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, గ్రామ పెద్దలతో సమావేశమై అందరితో చర్చించి జాతర తేదీలు నిర్మించడం జరిగిందని, జాతరకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు హాజిమియా



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శి ,బైరి సుధాకర్ గౌడ్, గంట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు అశ్వక్, శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జీడిపల్లి నరేష్ గౌడ్, అరుణ్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు కుమార్, సతీష్, హనుమల్లు లను సన్మానించిన బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హాజీ మియా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డను అధ్యక్షుడు ఎన్నుకున్నందుకు ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు సంజీవ్, మండల అధ్యక్షుడు అలగందుల శ్రీధర్, శ్రీనివాస్ యాదవ్, రూరల్ అధ్యక్షులు జావిద్, సిద్ది సాయి, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట మండలం రాయలపూర్ గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ప్రారంభమైన శివ పంచాయతన, నవగ్రహాల పూజా ధ్వజ స్తంభ, యంత్ర శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు రేపు ఆలయ ప్రాంగణంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ నిర్వహిస్తామని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

**ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లు**

**మధ్యాహ్నం 3 తర్వాత స్వీకరణ ఉండదు**

**ఎస్సీ, ఎస్టీలకు రూ. 12,500 సాధారణ అభ్యర్థులకు రూ.25వేల డిపాజిట్**

**అభ్యర్థులు 90 లక్షలకు మించి ఖర్చు చేయరాదు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



లోక సభ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. మంగళవారం కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అంశాలపై ఆయన కూలంకుశంగా వివరించారు. లోక సభ ఎన్నికల సందర్భంగా ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని , 26 నామినేషన్ల పరిశీలన, 29 న ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్న 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని,మధ్యాహ్నం 3 తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు వారితో పాటు, అనుమతించే వ్యక్తులు, వాహనాలు, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కోసం కొత్త ఖాతా తెరవాలని ఆయన తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12500 /- రూపాయలు, సాధారణ అభ్యర్థులు 25 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్త లపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు ఆయన అవగాహన కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం అభ్యర్థుల ఖరారు తర్వాత ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి, పాటించవలసిన నియమ నిబంధనలు, ప్రజా ప్రతినిధ్య చట్టం పై వివరంగా తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రచురించే కరపత్రాల విషయంలో ప్రజా ప్రతినిధ్య చట్టంలోని 127 -ఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుందని తెలిపారు. లోక సభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు 90 లక్షల కు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మార్నేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్. సురేష్ నాయుడు, బిజెపి పార్టీ నుండి అసెంబ్లీ కన్వీనర్ వేముల కోమల్ రెడ్డి, ఎన్నికల పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, సిబ్బంది హరి పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు

**పాల్గొన్న నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మునుగోడు నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంధ్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గం ఎన్నికలను ఉద్దేశించి నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా 5కె రన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహన ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా స్వీప్ 5కె రన్ ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసి బస్టాండ్ వద్ద జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన భారతదేశంలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన ఓటు శాతం కంటే ఎక్కువగా ఈసారి ఎన్నికల్లో నమోదు కావాలని కోరారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కువినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కు అని దానిని ప్రజలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. కళాశాలలతో పాటు విద్యా సంస్థల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. అదే విధంగా వివిధ నియోజకవర్గాల పరిధిలోనూ వినూత్న ఓటరు జాగృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక కళాకారుల బృందం ఓటు హక్కు వినియోగంపై పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ స్వీప్ 5కె రన్ బస్టాండ్ వద్ద ప్రారంభమై అండర్ బ్రిడ్జ్ , జిల్లా ఆసుపత్రి, నెహ్రూ సెంటర్ ద్వారా ఎం.ఆర్.ఓ కార్యాలయం వరకు చేరుకొని ముగిసింది. ఈ 5కె రన్ లో విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్,డి.ఎఫ్. ఓ బత్తిని విశాల్, ట్రైనీ ఐ.పి.ఎస్. పండరి చైతన్, అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీఓ అలివేలు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి, మునిసిపల్ కమీషనర్ రవీందర్, డి.ఈ.ఓ రామారావు, పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ ,స్థానిక ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్.వై.కె కోఆర్డినేటర్ అవినాష్, ఇతర జిల్లా అధికారులు,వైద్య అధికారులు, డి.ఆర్.డి.ఏ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు,యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-04-24)f_times of varha main (13-2).qxd 4/17/2024 5:44 AM Page 6



# శ్రీ సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి...

- కుటుంబ సమేతంగా హాజరుకానున్న అడిషనల్ డీసీపీ రాచకొండ నంద్యాల నరసింహారెడ్డి
- దేవాలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి సమక్షంలో 2వ వార్షికోత్సవం
- హాజరుకానున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యంరెడ్డి







టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో రేపు శ్రీ సీతారామ చంద్రుల తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా జరగనుంది. చల్మెడ గ్రామంలో ఉన్న గ్రామస్తులందరినీ అడిషనల్ డిసిపి రాచకొండ. నంద్యాల నరసింహారెడ్డి గ్రామస్తులందరినీ ఆహ్వానించారు. అందరి సమక్షంలో శ్రీ సీతారామచంద్రుల వారి కళ్యాణం మహోత్సవం జరిపి దేవుని యొక్క కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు. హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆజాను బాహుడైన శ్రీరాముడికి - అందాల సీతమ్మకు ఈ రోజునే పెళ్లి జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున సీతారాముల కళ్యాణాన్ని ప్రతి రాముడి ఆలయంలోనూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. నేడు శ్రీరామ నవమి. హిందువులందరూ ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. భక్తి శ్రద్ధలతో శ్రీరామునికి పూజలు చేసి, సీతారాముల కళ్యాణం జరిపిస్తారు. కాగా, శ్రీరామనవమి విషిష్టత ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. హిందూమత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు. త్రేతా యుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున వసంత ఋతువు కాలంలో పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈ పవిత్రమైన రోజున ప్రతి సంవత్సరం మన దేశంలో శ్రీరామనవమి వేడుకలు జరుపుకుంటారు. ఈరోజు హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీ సీతారా ముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహి స్తారు. ఆజాను బాహుడైన శ్రీరాముడికి - అందాల సీతమ్మకు ఈ రోజునే పెళ్లి జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణాన్ని ప్రతి రాముడి ఆలయంలోనూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అంతేకాదు.. ఈ విశిష్టమైన రోజునే 14 సంవత్స రాల అరణ్యవాసం తర్వాత శ్రీరాముడు అయోధ్యకు పట్టాభిషిక్తుడైనట్లు ప్రజల విశ్వాసం. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు అంటే ఉగాది నుంచి శ్రీరామనవమి వరకూ శ్రీరామ కల్యాణ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఇక ఏదేవు డికైనా సూర్యోదయం కంటే ముందే పూజ చేస్తారు. కానీ శ్రీరాముల వారి కళ్యాణం మాత్రం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పూజ చేయాలి. పూజకు ముందే శ్రీ సీతారాముల విగ్రహాలతో లక్ష్మణుడు ఆంజనేయ స్వామి విగ్రహాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ముందుగా పూల హారాలతో విగ్రహాలను అలం కరించుకోవాలి. భక్తి శ్రద్ధలతో పూజ జరిపించి, శ్రీ రామ రక్షా స్తోత్రం పఠించాలి. రాముల వారి కళ్యాణం ఎందుకు అంత ప్రత్యేకమైనది.. దాని వెనుక ఉన్న కథ ఏమిటి? మన దేశంలో హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో శ్రీరామ నవమి రోజు రామాలయంలో అంగరంగ వైభవంగా రాముల వారి కళ్యాణం జరుపుతారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో శుద్ధ నవమి రోజున శ్రీరాముల వారీ కల్యాణం జరుపుతారు. అంగరంగ వైభవంగా ఈ కళ్యాణాన్ని ప్రజలందరూ జరుపుతారు. తెలుగు రాష్ట్రాలలో భద్రాచలం రామయ్య దేవాలయంలో, కడపలోని ఒంటిమిట్ట దేవాలయంలో ముఖ్యంగా ఉత్సవాలను జరుపుతారు. ముఖ్యంగా చెప్పాలంటే జ్యోతిష శాస్త్ర పరిశోధనల ప్రకారం శ్రీరాముడు క్రీస్తు పూర్వం శాలివాహన శకం 5114, జనవరి 10వ తేదీన జన్మించి ఉండవచ్చని భావిస్తున్నారు. శ్రీరాముడికి సీతమ్మకు శ్రీరామ నవమి రోజే వివాహం జరిగిందని పురాణాలలో ఉంది. శాస్త్రాలలో చెప్పిన దాని ప్రకారం ఈ లోకోత్తర కళ్యాణం జరిగినప్పుడే ఈ లోక కళ్యాణ యజ్ఞానికి హేతువుగా నిలబడిందని, రాముడు సీత ఇద్దరు సాధారణ వ్యక్తులు కాదని వెల్లడించారు. ఇంకా చెప్పాలంటే యజ్ఞ ఫలితం ఆధారంగా వీరిద్దరూ జన్మించారు. పుత్ర సంతానం కోసం దశరథ మహారాజు యాగం చేస్తారు. అప్పుడు శ్రీరాముడు జన్మించారు. యాగ శాల కోసం భూమిని తవ్వుతున్న జనకుడికి నాగేటి చాలు ద్వారా సీతమ్మ వచ్చారు. రామా అనే నామాన్ని ఉచ్చరించడం ఎంతో మేలు కలుగుతుంది. మన నోటి లోపల ఉండే పాపాలు అన్నీ పోతాయి.

## గ్రామంలో తాగునీటి సమస్యపై చర్యలు తీసుకుంటాం : డిపిఓ హరిప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రామంలోని తాగునీటి సమస్యపై చర్యలు తీసుకుంటామని డిపిఓ హరిప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో తిరిగి తాగునీటి సమస్యను పరిశీలించి గ్రామానికి త్రాగునీర్లు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే ప్రతి ఒక్క కాలనీకి త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూసుకోవాలని లేని ఎడల వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో యాకయ్య, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటందుకు అన్ని పార్టీలు సహకరించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



ఇప్పుడు జరగబోయే సాధారణ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజు కోరారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నామినేషన్ల ప్రక్రియ ఎన్నికల నిర్వహణ ఎన్నికల కమిషన్ నీ యమనిబంధనలు అన్ని పార్టీల వారికి వివరించారు.

## పాఠశాల కమిటీలకు అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల విద్యాధికారి జే పోచయ్య ల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల ప్రాథమిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం, పాఠశాలలో చదివే పేద,అణగారిన వర్గాల విద్యార్థులకు చేయుతనందించడం, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల కల్పన, తరగతి గదుల విద్యుదీకరణ, యూనిఫామ్ కుట్టడం వంటి విషయాల గురించి సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బీరయ్య, ఐకెపి ఏపిఎం లలిత కుమారి,ఏఈ ఎండి బషీర్,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివో లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్త వహించండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

వేసవికాలం ప్రజలందరూ వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని పట్టణ ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రమేష్ సూచించారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామంలో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బిపి, షుగర్, ఓరల్ మౌత్ చెకప్ లు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, వేసవికాలం అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతునందున్న ప్రజలందరూ ఉదయం పూట పనులు ముగించుకోవాలని సూచించారు. అదేవిధంగా తరచుగా నీరు తాగాలని, అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే తలకు టోపీ ధరించాలని, కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బకు గురైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని, ఒకవేళ కోలుకోనప్పుడు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లేదా 108 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ భవాని,సిహెచ్ఓ కే గంగాధర్, ఏఎన్ఎం లు పద్మావతి, రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆశా కార్యకర్తలు భాగ్య జ్యోతి, సునీత, పద్మ, దేవిక తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండండి

### బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కోల్ బెల్ట్ ప్రాంతంలో యువత ఎక్కువగా చెడు వ్యసనాలకు,మత్తుకు బానిస అవుతున్నారని, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లాలోని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆయన పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చెడు వ్యసనాలకు యువత బానిసై వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలో మత్తు పదార్థాల నిలువరించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అక్రమంగా మత్తు పదార్థాలను ఎవరు వినియోగించిన, అమ్మిన,సరఫరా చేసిన వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.యువకుల తల్లిదండ్రులు సైతం యువకులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, మత్తు పదార్థాలకు వారు దూరంగా ఉండేలా చేసి, వారి బంగారు భవిష్యత్తులకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత



### సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్.,

### ఎన్నికల నిబంధనల మీద సిబ్బందికి అవగాహన కల్పించేలా చర్యలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపి లు ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలను పకడ్బుద్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణతో పని చేయాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలన్నారు. సైబరాబాద్ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా ఉచితాలను పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యల పై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలను విధిగా పర్యటిస్తూ అట్టి ప్రాంతాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవీస్, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ డా. జి. వినీత్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., డీసీపీ ఇఓడబ్ల్యూ కె. ప్రసాద్, ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, ఎస్‌బి డీసీపీ సాయిశ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, ఐపీఎస్., మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, ఏడీసీపీలు, ఏసీపీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-04-2024


# రోడ్డుపై వర్ధాన్యం కుప్పలు తప్పించబోయి బొలెరో వాహనం బోల్తా

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామంపేట మండలం దామరచెరువు శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోయొద్దని ఎన్నిసార్లు పోలీసుల చెప్పి అవగాహన కల్పించిన రైతులు వారి మాటలను పట్టించుకోవడం లేదు. రోడ్డుపై దాన్యం ఆరబోయడంతో కోళ్లలోడు తో వెళ్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ వాహన ప్రమాదంలో వాహనంలో ఉన్న కోళ్లు చనిపోగా డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్లపై దాన్యం ఆరబోయొద్దని అధికారులు అవగాహన కల్పించినప్పటికీ రైతులు ధాన్యం ఆరబోయడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దామర చెరువులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామంపేట మండలం దామరచెరువు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. రైతులు కూడా పండించిన ధాన్యం దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట పట్నంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వేసవికాలంలో నేలలో సేంద్రీయ కల్పన ప్రాంతం పై అవగాహన కల్పించారు. వరి కొయ్యలు దానం చేయడం ద్వారా భూమిలో ఏర్పడి నష్టాలను రైతులకు వివరించారు వ్యర్థ పదార్థాలను దానం చేయకుండా భూమిలో దున్ని వేయడం ద్వారా పోషక విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో ముఖాముఖి కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది అని తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ల ప్రమాదాల నివారణపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రం లో గ్యాస్ సిలిండర్ లా ప్రమాదాల నివారణ పై అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పలు అపార్ట్మెంట్లలో అగ్ని ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్లు లీకేజ్ అయినప్పుడు ఏ విధంగా వాటిని అరికట్టాలి. తీసు కోవలసిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బందుల బృందం పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకోవడం చూసి ఓర్వ లేనటువంటి అగ్రవర్గాలు అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి చూపుడువేలు విరగొట్టారు. విగ్రహానికి ఉన్న కళ్ళద్దాలను నిలిచివేసి చిందరవందరగా చేశారు. ఇటువంటి దాడికి పాల్పడిన వారిని వెంటనే పట్టుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వారిని చట్టప్రకారం శిక్షించాలని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఏర్పాటు చేయాలని సిఐ, ఎస్ఐలకు వినతి పత్రం అందజేశారు.



# జిల్లాలో రాజ్యమేలుతున్న కాకా కుటుంబం

**బిజెపి, బిజెపి నేతలపై విమర్శలు సిగ్గుచేటు**

**బిజెపితోనే అన్ని వర్గాల అభివృద్ధి**

**బిజెపి నేతలు పల్లి రాకేష్, దుర్గం అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుండి కాకా వెంకటస్వామి కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యే వివేక్, మరో ఎమ్మెల్యే వినోద్ ల తోపాటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా వారి తనయుడు గడ్డం వంశీకృష్ణ టిక్కెట్ తెచ్చేకోవడంతో జిల్లాలో కాకా వెంకటస్వామి కుటుంబమే రాజ్యం ఏలుతుందని బిజెపి జిల్లా అధికార ప్రతి నిధి పల్లి రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ లు ఆరోపించారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకుడు దుర్గం నరేష్‌లు బీజేపీ పార్టీపై,పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగి, అన్ని రకాలుగా బలోపేతంగా ఉన్న కుటుంబం కాకా వెంకటస్వామి కుటుంబమని, అటువంటివారు జనరల్ స్థానం నుండి పోటీ చేసి, స్థానికంగా ఆ పార్టీ లోని పేద దళిత నేతలకు అవకాశం ఇవ్వాలని కోరడం తప్ప అని,అగ్రవర్ణాల అమ్మాయిని పెళ్లి చేసుకున్న వారు అగ్రవర్ణాల స్థానంలో ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. స్థానిక దళిత నేతలకు అవకాశం ఇవ్వాలని కోరగా ఆ దళిత నేతలే రఘునాథ్ ను విమర్శించడం సిగ్గుచేటు అని తెలిపారు. చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గం లో కాకా వెంకటస్వామి కుమారులైన గడ్డం వివేక్,గడ్డం వినోద్ లు కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందగా,నేడు పెద్దపల్లి పార్లమెంట్ నుండి వారి కుమారుడైన గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ నుండి పోటీలో ఉన్నారన్నారు. రేపటి కాలంలో నల్లాల ఓదెలు సతీమణి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి స్థానానికి సైతం వారు గండి కొట్టి, వివేక్ కుటుంబంలోని మహిళలే ఆ స్థానాన్ని కైవసం చేసుకుంటారనే చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ పార్టీని కుటుంబ పాలన విమర్శించిన ఎమ్మెల్యే వివేక్ ఆయన తనయుడు వంశీ తో కలిపి గడ్డం కుటుంబంలో మొత్తం నలుగురు కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉన్నారని, ఇది కుటుంబ పాలన కాదా అని ప్రశ్నించారు. అంబేద్కరిజం పై మాట్లాడిన నేతలు అదే అంబేద్కర్ ఎన్నికల్లో పోటీ చేస్తే, అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీ ఆయనను ఓడించారని,అప్పుడు జనసంఘ పార్టీ అంబేద్కర్ కు రాజ్యసభ సీటు ఇచ్చి, చట్టసభలు పంపిందని గుర్తు చేశారు. అటువంటి కాంగ్రెస్ పార్టీ నేతలు నేడు అంబేద్కరిజం మాట్లాడటం చోద్యంగా ఉందని ఎద్దేవా చేశారు.అంబేద్కర్ ఆశయాల మేరకు దేశంలోని పేద, బడుగుబలహీన వర్గాల అభివృద్ధికి బిజెపి పాటుపడుతుందని, అందుకే రెండుసార్లు ప్రజలు అధికారం కట్టబెట్టారని, మూడోసారి సైతం 400 సీట్లతో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఓదెలు స్థానాన్ని బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ కాజేయగా, నేడు కాంగ్రెస్ నుండి ఓదెలు కు రావాల్సిన స్థానాన్ని వివేక్ కాజేశారని ఆరోపించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అర్హులైన దళితులకు అవకాశం ఇవ్వాలని ప్రశ్నించగా అటువంటి ఆయనపై కాంగ్రెస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటు అని, డబ్బు సంచులతో నాయకులకు ఎరవేసి,కాకా కుటుంబం జిల్లాలో రాజకీయం చేస్తుందని విమర్శించారు.దేశవిదేశాలలో పరిశ్రమలు, వ్యాపారం ఉన్న ఎమ్మెల్యే వివేక్ ఈ ప్రాంతాన్ని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో నష్టపోయిన రైతులను ఆదుకుంటానని బూటకపు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా ఎమ్మెల్యే వివేక్ రైతులను మోసం చేశారని ఆరోపించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కాకా కుటుంబ భజన మాని, అర్హులైన దళిత నేతలకు అవకాశం ఇవ్వాలని, తమ పార్టీ అధిష్ఠానం పై ఒత్తిడి తేవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమార స్వామి, మండల అధ్యక్షుడు సుంకరి రాజేందర్, నాయకులు డివి దీక్షితులు, రొడ్డ మోహన్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మల్యాల పార్వతీ, పట్టణ ఇంచార్జ్ సప్పిడి నరేష్, ఉపాధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్, నాయకులు రాం కిష్టయ్య, శనిగారపు సతీష్, మారం సురేష్, మహిళా నాయకురాలు చీటీ స్వప్న, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వమే వస్తుంది

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

**ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన నరేంద్ర మోదీ... రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన నరేంద్ర మోదీ ప్రభుత్వమే మరోసారి అధికారంలోకి వస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం బాలాజీనగర్ డివిజన్ లో రెండవ వ రోజు ప్రసన్న వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘర్ ఘర్ పే భాజాపా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికులను కలుస్తూ.. ఇంటింటికీ కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ మల్కాజిగిరి ఎంపీ గా ఈటెల రాజేందర్ ని ఎందుకు ఎన్నుకోవాలో వివరిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. ప్రజానాయకుడు ఈటెల రాజేందర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నరేంద్ర మోదీ గ్యారెంటీ ఈటెల షూరిటీ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, జిల్లా సెక్రటరీ శైలేష్, డివిజన్ అధ్యక్షులు వినోద్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ కొడిచెర్ల వినోద్, శ్రీనివాస్ చారి, మహిళా మోర్చా అధ్యక్షకురాలు జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సోమశేఖర్ రెడ్డి, రేణుక, సుధారవి, జగదీష్, సూరిబాబు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...

**పూజిత జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ నాయకులు,మైనారిటీ నాయకులు,మహిళల అధ్యక్షులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 18న బాన్సువాడలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని యశోద హాస్పిటల్ పాత బాన్సువాడ రోడ్ డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి కాంప్లెక్స్ లో ఈనెల 18న గురువారం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ బాన్సువాడ, ఆర్ఎంపి, పి.ఎం.పి ,తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్స్ బాన్సువాడ వారి సంయుక్త సమన్వయంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. సదవకాశాన్ని బాన్సువాడ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# జహీరాబాద్ పార్లమెంట్ పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా మోహన్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పిరమిడ్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం మంగళవారం బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ బీఫామ్ ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంట్లో పిరమిడ్ పార్టీ సత్తా తెలియజేస్తానన్నారు.

# మెదక్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో మిషన్ భగీరథ, విద్యుత్, వ్యవసాయ శాఖ, సివిల్ సప్లైస్, ఆరోగ్య సంక్షేమ, పంచయాత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, వెటర్నిటీ డిపార్ట్మెంట్, పంచాయాత్ రాజ్ , విద్య శాఖాల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, ఎమ్మెల్సీ లు యాదవ రెడ్డి, శేరీ సుభాష్ రెడ్డి, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, జడ్పీటిసి లు , ఎంపీపీ లు ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు ఇసి నోటీసులు

లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏప్రిల్ 5న సిరిసిల్లలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పరుష పదాలతో చేసిన కామెంట్లను సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఆయనకు మంగళవారం నోటీసులు జారీ చేసింది. పార్టీ అధినేతగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని, అందుకు తగిన ప్రాథమిక ఆధారాలను కమిషన్ పరిశీలించిందని ఇసి ప్రిన్సిపల్ సెక్రె టరీ అవినాష్ కుమార్ సదరు నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసుకు గురువారం ఉదయం 11 గంటలకల్లా కమిషన్‌కు చేరేలా వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నిరంజన్ నుంచి వచ్చిన ఫిర్యాదు, సిరిసిల్ల జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ నుంచి వాస్తవాలతో కూడిన రిపోర్టును తెప్పించుకున్న తర్వాత నోటీసు జారీ చేయాల్సి వచ్చిందని ఇసి ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ వెల్లడించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-04-2024


"గత పక్షం రోలుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహంలో సుమారు 52 మంది అధ్యాపకులు ఉన్న అనేకమంది పాఠశా ల విద్యార్థులు వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురైన 48 గంటల అనంతరం వైద్య సేవలు అందించడం, వీధుల్లో అలసత్వం వహించి నట్లు తమ సమగ్ర విచారణలో తేలినట్లు సోషల్ వెల్ఫేర్ సొసైటీ మరియు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ సహకారదర్శి 1, ఆర్.అనంతలక్ష్మి ప్రిన్సిపాల్ శ్రీరామ్ శ్రీనివాసరావు విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు."




- అసౌకర్యాలకు నిలయంగా మారిన భువనగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్టెన్షన్
- ఆయన బాటలో మరో కొంతమంది సిబ్బంది సస్పెన్షన్‌కు గురయ్యే అవకాశం
- గత ఐదు రోజులుగా కొనసాగుతున్న విచారణలు
- ప్రాణాపాయ స్థితిలో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్న గురుకుల విద్యార్థి
- భువనగిరి ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి

# టైమ్స్ ఆఫ్ వార్త వరుస కథనాలకు స్పందన



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా



గురుకుల పాఠశాలలో, భువనగిరి ఏరియా ఆసుపత్రిలో అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శిస్తున్న కుంభం కీర్తి రెడ్డి



విధుల నుండి సస్పెన్షన్‌కు గురైన సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రామ్ శ్రీనివాస్

గత పక్షం రోలుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహంలో సుమారు 52 మంది అధ్యాపకులు ఉన్న అనేకమంది పాఠశా ల విద్యార్థులు వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురైన 48 గంటల అనంతరం వైద్య సేవలు అందించడం, వీధుల్లో అలసత్వం వహించి నట్లు తమ సమగ్ర విచారణలో తేలినట్లు సోషల్ వెల్ఫేర్ సొసైటీ మరియు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ సహకారదర్శి 1, శ్రీమతి ఆర్ అనంతలక్ష్మి ప్రిన్సిపాల్ శ్రీరామ్ శ్రీనివాసరావు విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేగాక ప్రిన్సిపాల్ గత తొమ్మిది సంవత్సరాలుగా ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో తేలినట్లు అధికారులు తెలిపారు. 640 విద్యార్థులను సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయల కల్పనలో ప్రిన్సిపాల్ ఘోరంగా విఫలమైనట్లు ఉన్నత అధికారులు విజిలెన్స్ అధికారులు చేపట్టిన విచారణలో తేటతెల్లమైనట్లు తెలిసింది. అంతేగాక సస్పెండ్ కు గురైన ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థుల కేర్ టేకర్ వార్డెన్ కూడా సస్పెండ్ అయ్యే అవకాశం ఉందని మరి కొంతమంది సిబ్బంది పై కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం. భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు పదిమంది విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, భువనగిరి ఎమ్మెల్యే కూతురు కుంభం కీర్తి రెడ్డి మంగళవారం సందర్శించారు. ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స పొందుతున్న ప్రతి విద్యార్థికి పలకరించి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. విద్యార్థుల కుటుంబ సభ్యులతో కలిసి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వారికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు వెనుకాల బొమ్మని కీర్తి రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

### ప్రాణాపాయ స్థితిలో గురుకుల పాఠశాల విద్యార్థి

గత ఐదు రోజుల క్రితం వాంతులు విరోచనాలతో అస్వస్థకు గురైన విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులను అత్యవసర వైద్య చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించే విషయం తెలిసిందే. అందులో ఒక విద్యార్థి కోలుకోగా మరో విద్యార్థి వెంటి లెటర్ పై చికిత్స పొందుతున్నాడు. బంగారు భవిష్యత్తు ఉన్న ఆ విద్యార్థి కోలుకోవాలని హాస్టల్ లోని ప్రతి ఒక్కరు ప్రార్థన నిర్వహించారు.

# మనో విజ్ఞానశాస్త్రంలో కందాల రామయ్యకు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



హనుమకొండ జిల్లా నివాసి, ములుగు జిల్లా, ములుగు మండలం అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కందాల రామయ్య ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి మనో విజ్ఞానశాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగ సంచాలకులు ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ సైకాలజీ విభాగ అధిపతి ఆచార్య వల్లూరి రామచంద్రం పర్యవేక్షణలో కాపింగ్ స్టైల్స్ అమాంగ్ హై స్కూల్ టీచర్స్ ది రూల్ ఆఫ్ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఆక్కుపేశనల్ స్ట్రెస్ అండ్ పర్సనాలిటీ (ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒత్తిడిని అధిగమించే విధానాలపై ఉద్వేగ ప్రజ్ఞ, వృత్తి పరమైన ఒత్తిడి మూర్తిమత్వం) అనే అంశంపై పరిశోధన పూర్తిచేశారు. తన పరిశోధనలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వాడిగా విస్తృత పరిశోధనలు చేసి జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని, జర్నల్స్ పరిశోధనా పత్రాలు ప్రచురించారు. ఉపాధ్యాయుడిగా 25 సంవత్సారాలు సుదీర్ఘ అనుభవం కలిగిన కందాల రామయ్య, పాఠ్య పుస్తక రచయితగా, జాతీయ, రాష్ట్ర స్థాయిలో రీసోర్స్ పర్సన్ గా విద్యా శాఖకు ఎనలేని సేవలు అందిస్తూనే, నిత్య విద్యార్థిగా, నిరంతర పరిశోధకుడిగా ఉన్నత విద్యను కొనసాగిస్తూనే, తాను పనిచేసిన పాఠశాలలో పిల్లల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ, 2022 సంవత్స రంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అందుకు న్నారు. ఈ సందర్భంగా దూరవిద్యా కేంద్రం కాకతీయ యూనివర్సిటీ సంచాలకులు, మనోవిజ్ఞాన శాస్త్ర అధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ఉస్మానియా యూనివర్సిటీ విద్యా మనోవిజ్ఞాన శాస్త్ర ఆచార్యులు డాక్టర్ అనుపమ, డాక్టర్ స్వాతి, డాక్టర్ పారిపల్లి శంకర్, జిల్లా విద్యాశాఖాధికారి జి.పానిని, ప్రధానోపాధ్యాయులు జి.భాస్కర్, ఉపాధ్యాయులు కందాల రామయ్యని అభినందించారు. ఈ పరిశోధనలో సహకరించిన పర్యవేక్షకులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు, బంధుమిత్రుల ప్రోత్సాహం మరువలేనిదన్నారు. భవిష్యత్తులో విద్యా మనోవిజ్ఞాన శాస్త్రంలో మరిన్ని వినూత్న పరిశోధనలు చేస్తూ, విద్యా రంగ అభివృద్ధికి తాను మరింతగా కృషి చేస్తానని డాక్టర్ కందాల రామయ్య తెలిపారు.

# బీజేపీకి ఓటేస్తే మురికి కాల్వలేసినట్టే

మొదటి పేజీ తరువాయి)..

బోనస్ ఇవ్వడానికి కోడ్ అడ్డు ఉండదన్నారు. వెంటనే రుణమాఫీ చేయాలన్నారు. ఎండిన పంటకు నష్టపరిహారం, రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్ కోసం బీఆర్ఎస్ పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టిందన్నారు. మెతుకు సీమ మెదక్ జిల్లాలో సింగూర్ జలాల్ని పంట పొలాలకు మళ్ళింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టులు కట్టి జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ప్రాంతంలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరిచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ వచ్చి ఆ లిఫ్టుల్ని పక్కన పెట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడూ పోలీసుల చేత దౌర్జన్యాలు చేయించింది లేదన్నారు. హామీలు అమలుచేయాలని అడిగితే బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులు రెచ్చిపోయి బీఆర్ఎస్ వాళ్లను అరెస్టు చేసి కేసులు పెట్టి దౌర్జన్యం చేస్తున్నారన్నారు. 'మళ్లీ అధికారంలోకి వస్తాం.. తస్మా జాగ్రత్త' అంటూ పోలీసుల్ని హెచ్చరించారు. మేధావులైన ఉద్యోగులు సైతం ఆలోచించి ఓట్లేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఎంతో మేలు చేసిందని గుర్తు చేశారు. అక్కరకు రాని చుట్టం.. మొక్కినా వరమివ్వని దేవుళ్లు ఉన్నా లేకున్నా ఒక్కటే అన్నట్లుగా తెలంగాణకు ఏమీ చేయని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలని అన్నారు.

# కలెక్టర్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి



.మంగల్ పహాడ్ రైతులు, గ్రామస్థుల నిరసన..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రూర్బన్ పథకంలో భాగంగా మంగల్పహాడ్ గ్రామంలో నిర్మించిన గిడ్డంగిని ఎడపల్లి సొసైటీకి అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. ఆఉత్తర్వులను జిల్లా కలెక్టర్ వెంటనే వెనక్కి తీసుకొని ఆ గిడ్డంగిని గ్రామ రైతులకు, తమ అవసరాలకు అప్పగించాలని వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని మంగల్పహాడ్ గ్రామస్తులు, రైతులు కోరారు. ఈమేరకు ఎడపల్లి మండలం మంగళ్పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సందీప్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం రూర్బన్ పథకం ద్వారా నూతనంగా నిర్మించిన వ్యవసాయ గిడ్డంగిని ఎడపల్లి ప్రాథమిక సహకార సంఘానికి అప్పగించుటకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈవ్యవసాయ గిడ్డంగిని సొసైటీకి కాకుండా గ్రామ రైతులు, గ్రామస్థుల అవసరాల నిమిత్తం ఉపయోగించుట కొరకు గ్రామ పంచాయతీకి అప్పగించాలని గ్రామసభ ద్వారా గ్రామస్థులు రైతులు ఏకగ్రీవ తీర్మానం చేసి వినతి పత్రం పంచాయతీ ప్రత్యేక అధికారికి అందచేసారు. దీనిపై గ్రామస్తులు, రైతులు గ్రామ పంచాయతీ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు, గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామంలో నూతనంగా నిర్మించిన గిడ్డంగిని స్వాధీనం చేసుకోవాలని ఎడపల్లి సొసైటీ సభ్యులు చూస్తున్నారని దీనికోసం వారు జిల్లా కలెక్టర్ కి తప్పుడు నివేదిక సమర్పించి కలెక్టర్ ను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఎరువుల నిల్వ కోసం ఎడపల్లి సొసైటీ కావాలనుకుంటే గ్రామంలో రెండు గిడ్డంగిలు ఉన్నాయని అందులో ఒకటి అప్పగిస్తామని, నూతనంగా నిర్మించిన గిడ్డంగిని మాత్రం సొసైటీ వారికి ఇవ్వడాని వ్యతిరేకి స్తున్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... గ్రామ సభలో గ్రామస్థులు రైతులు రూర్బన్ పథకం ద్వారా నిర్మించిన గిడంగి గురించి ఇచ్చిన వినతి పత్రంపై అధికారులకు, జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# ఎడపల్లిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది కాలనీలో 12, 13వ వార్డులో కరెంట్ పోల్స్ లేక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాల మేరకు కరెంట్ పోల్స్ కోసం డబ్బులు చెల్లించినా అధికారుల నిర్లక్ష్యం వల్ల పోల్స్ ను ఏర్పాటు చేయడం లేదని ఆకాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం కాలనీలో కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేస్తూ వెంటనే పోల్స్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీ షేక్ బాబా మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ఎడపల్లి గ్రామంలోని కల్12,13,కాలనీ వాసులు తమ నివాస గృహాలకు విద్యుత్ కనెక్షన్ల కోసం ఇబ్బదులు పడుతున్నారని, గతంలో అనేక మార్లు విద్యుత్ అధికారులకు తమ సమస్యను విన్నవించడం జరిగిందన్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పోల్స్ వేయలేదని అన్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా పోల్స్ కి ఎస్టిమేషన్ వేసి లక్షా53వేలు విద్యుత్ శాఖకు చెల్లించాలని సూచించారని,ఈ మొత్తాన్ని ఎంపీపీ శ్రీనివాస్ తన నిధుల ద్వారా చెల్లించారని అన్నారు. ఈ మొత్తాన్ని చెల్లించి నాలుగు నెలలు గడిచినా కాలనీలో పోల్స్ వేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాలం వచ్చిందంటే కాలనీలో భయంకర వాతావరణం ఉంటుందని,తమ ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడానికి పెద్దఎత్తున వైర్లు అవసరం అవుతున్నాయని అన్నారు. ఎక్కువదూరం నుండి విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం వల్ల వర్షాకాలంలో గాలివానకు ప్రమాదాలు చోటుచేసుకొనేవని పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ పోల్స్ ను నిలిపి ఇంటింటికి విద్యుత్ సరఫరా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
17-04-2024
9

## ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలి

**కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



వరి ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలని అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ఆదేశించారు. నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల కు కల్పించిన వసతులు, రిజిస్టర్లు, తూకాలు, నూతనంగా ప్రవేశ పెట్టిన ఐరిస్ విధానం, ట్యాబ్ ఎంట్రీలు పరిశీలించి, అధికారులు, నిర్వాహకులతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వంఏగ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183 నిర్ణయించిదని వెల్లడించారు. దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతవరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:





ప్రజలు స్వేచ్ఛాయుత వాతవరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఏసీపీ అంబటి నరసయ్య ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారు. అనతంరం ఆయన మాట్లాడుతూ... ప్రజలు నిర్భయంగా ఎవరి ప్రలోబాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఈ కవాతు నిర్వహించామన్నారు. ప్రజలు అందరూ తమ ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సూర్యప్రకాశ్, ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రం ప్రారంభించిన వర్ధన్నపేట పోలీసులు**

వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం చలివేంద్రంను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వేసవికాలంలో పట్టణ ప్రజలు, వివిధ పనులపై పట్టణానికి వచ్చే ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చుడానికి ఈ చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సూర్య ప్రకాష్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలిస్ సిబ్బంది, ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ముస్తాబైన దేవాలయం

**కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ నరసింహాశాస్త్రి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో నేడు జరగబోయే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలకు ఆలయం అన్ని ఏర్పాట్లతో ముస్తాబు అయ్యిందని ట్రస్ట్ చైర్మన్ నరసింహస్వామి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రంగసాయిపేటలో స్వామి వారి ఆలయానికి 161 సంవత్సరాల చరిత్ర గలదని అన్నారు. ఈ ఆలయములో స్వామి వారి కళ్యాణం జరిగే విధానం భద్రాచలంలో జరిగే విధంగానే ఉంటుందని భద్రాద్రి ఆలయ అర్చకులు, వేదపండితులు చెపుతూ ఉంటారని తెలిపారు. రంగశాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం 161 ఏళ్ల నాడు ఏర్పడ్డ ఈ ఆలయంను రామకృష్ణ శాస్త్రి ఆద్వర్యంలో స్థాపించబడి, నాటి నుండి నేటి వరకు వారి వంశీయులు వెంకటరామ నరసయ్య శాస్త్రి, అనంత పద్మనాభ శాస్త్రి తనయుడు పి.వి. రామనరసింహాశాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా కన్నులపండువగా జరుగుతాయని తెలిపారు. ఇంతటి చరిత్ర గల ఈ ఆలయానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు సంతానం కలగని వారు స్వామివారి కళ్యాణం తిలకిస్తారు. ప్రతి ఏటా స్వామివారి కళ్యాణానికి వేదబ్రాహ్మణ పండితులు వెళితే నరసింహమూర్తి శర్మ, ప్రభాకర శాస్త్రి, భార్గవ శర్మ, ప్రదీప్ శాస్త్రి ఆధ్వర్యంలో కళ్యాణం, కురుమ కులస్తులు కరసేవకులు గా సేవ చేస్తూ, వడ్ల కమ్మరి కులస్తులు రథాలు షావాల మరమ్మతులు చేస్తూ ఆనందంగా తమ విధులను నిర్వర్తిస్తారని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ పౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహ శాస్త్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గోలుగోడ్డు అనిల్, వలుపదాసు కృష్ణ, విలాసాగరం శ్రీనివాస్, చిన్న వద్దిరాజ్, ప్రశాంత్, సోమ, అనిల్, పాలకుర్తి రవళి సుమన్, బోల్లపల్లి సరిత సుదర్శన్, శంకేసి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

**బిజెపి మోడీ నాయకత్వం వర్ధిల్లాలి**

**కరపత్రాల పంపిణీలో ప్రజల స్పందన**

**బీజేపీ మండల అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల బిజెపి అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో ఇల్లందలోని బూత్ నెంబర్ 220 కో-ఆర్డినేటర్ కత్తి రాజు, బూత్ అధ్యక్షులు సాతుపల్లి శంకర్ సూచనలతో బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం డోర్ టు డోర్ స్టిక్కరింగ్, కరపత్రాలను పంపిణీ చేస్తూ, పార్టీ ప్రజలకు చేసిన పథకాల వివరాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ల గురించి ప్రస్తావిస్తూ దేశభవిష్యత్తులో బీజేపీ ప్రాముఖ్యతను వివరంగా వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ప్రతి చోట ప్రజలు, సామాన్య ఓటర్లు సానుకూలం గా స్పందిస్తూ నరేంద్ర మోడీ కమలం పువ్వు గుర్తుకే తమ ఓటని ఆనందంగా వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, నాయకులు పెందట మహంత్, దూడయ్య, సాతుపెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తో పాటు జగదీశ్వర్‌రెడ్డి జైలుపాలు కావాల్సిందే

- బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేందుకే కేసీఆర్‌ను గద్దె దింపిన
- బీహార్ జైల్లోనే కెసిఆర్ కూతురు కవిత బతుకమ్మ పండుగ
- మునుగోడులో నన్ను ఓటమిపాలు చేస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో 11 ఎమ్మెల్యేలు గెలిచి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చాం
- జగదీశ్వర్ రెడ్డి లెస లెస మాట్లాడకు.. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు..
- 21న అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్
- మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా



తెలంగాణ సెంటిమెంట్ ను అడ్డం పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వనరులను దోచుకున్నారని, ఆగమై,అప్పుల పాలైన తెలంగాణను, ప్రజల అధిష్టానం మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన అనంతరం క్రమశిక్షణ, ఆర్థిక వ్యవస్థతో ముందుకు పోతున్నామని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులను గమనిస్తుంటే ప్రతి పౌరుడి కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచుకున్నది చాలక కాంగ్రెస్ వాళ్లు లంగాలు దొంగలు అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 11 ఎమ్మెల్యే స్థానాలను ఎలా విజయం సాధించుకున్నామని, అసలు లంగలు బిఆర్ఎస్ వాళ్లు కావడంతోనే ఓటమిపాలయ్యారని ఆయన నిశితంగా విమర్శించారు. 2014 కన్నా ముందు జగదీశ్ రెడ్డి కిరాయి ఇంట్లో ఉండేవాడని, తెలంగాణ సెంటిమెంట్ తో రాష్ట్ర మంత్రి అయిన అనంతరం వేల కోట్లు సంపాదించుకోగా, తుంగతుర్తి లో ఖరీదైన బంగ్లాలను నిర్మించుకున్నాడని, శంషాబాద్ లో కోట్లాది రూపాయల విలువ చేసే 100 ఎకరాల భూమి కలిగి ఉన్నాడని వివరించారు. తాము ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం కుటుంబాలను వదులుకొని, వ్యాపారాలను వదులుకొని రాజకీయాలు చేస్తున్నామని ఆయన అన్నారు. దశాబ్ద కాలం పాటు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రజల హృదయాలను దోచుకున్న తాము తన భార్య లక్ష్మి కి టికెట్ ఇవ్వాలని ప్రజలే కోరుకున్నారని తెలిపారు. అయినా అధిష్టానం చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వడం గాక అతన్ని గెలిపించాల్సిన బాధ్యత తన భుజస్కందాలపై అధిష్టానం వచ్చిందని వివరించారు. కెసిఆర్ కుటుంబంతో పాటు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కూడా జైలు పోవడం ఖాయమని రాజగోపాల్ రెడ్డి జోష్యం చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా తాను బిజెపి అభ్యర్థిగా బరిలో దిగితే, తనను ఓడించేందుకు వందమంది ఎమ్మెల్యేలను మునుగోడు నియోజకవర్గంలో దింపి 200 కోట్ల రూపాయలను వెచ్చించి పోలీసు బలగాలతో తనను ఓటమిపాలు చేశాడని ఆయన గతాన్ని గుర్తు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆయన తాము ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలలో 11 ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకొని కెసిఆర్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చామని, 40 సంవత్సరాల చరిత్రను పైసల శేఖర్ రెడ్డిని ఓడించి తిరిగే రాశామని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆర్థిక సంక్షేమంలో కొట్టుమిట్టాడుతున్న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని ఆగస్టు నెల లోగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో తన నియోజకవర్గ తో పాటు భువనగిరి నియోజకవర్గం లో పోటీపడి మెజార్టీ ఓట్లు తెచ్చుకుంటామని రాజగోపాల్ రెడ్డి అన్నారు.

**బిజెపి కుట్రలను అధిగమించాలి**

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పన్నుతున్న కుట్లను ముందస్తుగా పసిగట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోకపోతే భారతదేశం లోని ప్రజలు తమ హక్కులను కోల్పోయే విధంగా భారత రాజ్యాంగాన్ని మార్పు చేసేందుకు కుట్రలు పన్ను తుందని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా విశ్వవిద్యాలయం అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వివరిస్తుందని, అందుకు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అధిగమించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ నాయకులు సమర్థవంతంగా సోషల్ మీడియా వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు కేవలం 28 రోజులు మిగిలి ఉందని, ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుల ప్రజలు విస్తృతస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గురించి అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జరగబోయే పార్లమెంటు ఎన్నికల ఆవశ్యకత, అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన వ్యూహాలను వివరించారు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో పురుషులతోపాటు మహిళలు అధిక శాతం ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మహిళా పథకాలు ఒకటి ఒకటిగా అమలు కావడంతో మెజార్టీ మహిళలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపిస్తారని కీర్తి రెడ్డి భాషాభాగం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీ యోరీద్దీన్ గౌరీ మాట్లాడుతూ జరుగ బోయే పార్లమెంట్ ఎన్నికల్లో మైనార్టీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించేందుకు మైనార్టీ నాయకులం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, పాంజాల రామాంజనేయులు గౌడ్, శివరాజ్ గౌడ్, రాష్ట్ర సేవాదల్ నాయకులు పిట్టల బాలరాజ్, వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జెడ్‌పిటిసి లో ఎంపీ టీసీలు మాజీ సర్పంచ్లు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈనెల 21న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి షుమారు లక్ష మంది కార్యకర్తలు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**సమీక్షా సమావేశం లో వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న త్రాగునీరు, సీసీ రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, బి.వెంకటేష్ గౌడ్, సంపత్ రెడ్డి, కృష్ణగౌడ్, నరసింగరావు, రఘు, రామ్ రెడ్డి, సోమయ్య గౌడ్, నరసింహ రెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటస్వామి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల కోసం వెల్ఫేర్‌బోర్డు

(మొదటి పేజీ తరువాయి)..

గల్ఫ్ కార్మికులకు న్యాయపరమైన సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ఏ జెంట్ల చేతుల్లో మోసపోకుండా చర్యలు చేపట్టనున్నట్టు సిఎం తెలిపారు.

**త్వరలోనే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

ఏ దేశంలోనైనా తెలంగాణ బిడ్డలు ఇబ్బందుల్లో ఉంటే వారు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామన్నారు. విదేశాల్లో కాయకష్టం చేసి రూపాయి రూపాయి కూడబెట్టుకొని ఇక్కడ ఏదైనా ఆస్తులు కొనుకుంటే అలాంటి ఆస్తులు వివాదాల్లో చిక్కుకుంటున్నాయని, అలాంటి ప్రాపర్టీకి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని కుటుంబాల్లోని వారు విదేశాలకు వెళ్తే ఇక్కడ ఉండే వారి తల్లిదండ్రుల ఆరోగ్యం చూసుకునే వారు ఉండరని అందువల్ల విదేశాలకు వెళ్లిన వారి ఆరోగ్యంతో పాటు ఇక్కడ ఉన్న వారి ఆరోగ్యం, ఇతర సాయం అందించేలా వారి వివరాలు కూడా ప్రభుత్వం నమోదు చేసుకునేలా ఆలోచన చేస్తున్నామన్నారు. వారి పిల్లల చదువుల కోసం రెసిడెన్సియల్ స్కూళ్ల ఏర్పాటు కోసం ఆలోచన చేస్తోందన్నారు. అయితే ఈ అంశం రాష్ట్ర పరిధితో పాటు కేంద్ర పరిధిలోని అంశం అని అందువల్ల జాతీయ స్థాయిలో మీ ప్రతినిధులు ఉండాలని అందువల్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని సిఎం రేవంత్ కోరారు. 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయినందునే ఎంపి అయ్యాను. 2018లో ఓడిపోయినందునే 2019లో ఎంపి అయ్యానని, 2023లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయ్యానని సిఎం రేవంత్ తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066